గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ | హైదరాబాదు దక్కను | తారణ సం. - జ్యేష్ఠ శు. ౧౪ [౩౦-౮-౧౩౫౩] | సోమవారము | సంచిక ౯

మిట్కియానాలో సగము మిత్రమండలి వశమైనది

మణిపూర్ వద్ద టాంకుల విజృంభణ

క్యాండీ జూన్ ౨

బర్మా ఉత్తర భాగములో మిత్రమండలి సంయుక్త దళములు మిట్కీయానా వద్ద తృప్తికరముగా పురోగమనము సాగించుచున్నవి. ఉత్తరము నుండి పడమట నుండి కూడా జపానువారికి గొప్పనష్టము కలిగించబడు చున్నది. యిచ్చట కొన్ని శత్రుస్థావరములు మందుగుండు సామానులుగూడ వారికీను అర్థావశిష్టమునకు తూర్పు దరికి చేరుకొన్న చిందియాదళములు గూడ యిచ్చటి మిత్రమండలి దళములతో కలిసి పోరాడు చున్నవి. ఈ సైన్యములు మొగాంగ్ మిట్కియానా రోడ్డువద్ద సుమారు ౨౦౦ మంది జపానువారిని చంపివేసినవి.

కొహిమాకు ఉత్తరముగా శత్రువులు లేకుండ చేయుకార్యక్రమము చురుకుగా నడచుచున్నవి. టాంకులను ఉపయోగించి కొన్ని గుట్టప్రదేశములు పట్టుకొనబడినవి. గస్తుదళచర్యలు జరుగుచునేయున్నవి.

ఈ రంగములో తిరుగుబాటు చేయజూచిన జపాను సైనికులు చాలా నష్టపడినారు. కొహిమా టౌన్సువద్ద జపాను సైనికులు తిరుగుబాటు గావింప యత్నము చేసిరి. కాని విమానములు శతఘ్నిదళములు సహకారముతో శత్రువు వెనుకకు కొట్టివేయబడిన విష్ణుపూర్ ప్రాంతములో జపాను వారొక గ్రామము పట్టుకొని యుండిరి. మన సైన్యములు శతఘ్నుల సహాయముతో వారిని గ్రామము నుండి తరిమివేసిరి. ౧౦ ఫాల్ రంగమునందు గొప్పమార్పు లేమియు లేవు. ఇతరరంగములలోను పరిస్థితులు యథాపూర్వముగానే పెద్దమార్పు లేమీ లేకుండా యున్నవి.

ఇటలీ రంగము

మిత్రమండలివారి పంచమ సైన్యం జర్మనులను వాల్మొంటోన వద్ద ఓడించి అచ్చటినుండి వారిని తరిమివేసిరి. ఈ పట్టణమునకు దక్షిణమున ఆరెవది కొమ్మారి టాంకుదళములు అరనమార్గాన్ని ఛిన్నము చేసుకొంటూపోయి వాల్మొంటోన పతనమునకు చాలాతోడ్పడినవి.

చైనారంగములో యూనాన్ సరిహద్దుపై రెండు ముఖ్యస్థలాలు చైనావారి వశమైనవి. అమెరికావారి విమానములు చాలా సహాయముచేయు చున్నవి.

పసిఫిక్ రంగములో, బ్యాక్ దీవిపై ఒక గ్రామము పైనను, ఒక విమానాశ్రయ కేంద్రముపైనను మిత్రసేనల ఒత్తిడి చాలా ఎక్కువైనది- బ్రిటిష్ వారి న్యూగినియాలోగూడ జపానుదళములపై మిత్రమండలివారి గస్తుదళములు దెబ్బలు వేయు చున్నవి.

కావలెను

౧ గ్రాజుయేటు
౧ ఎఫ్. ఏ.
౨ మెట్రికులు

తెలుగు ఉర్దూ వచ్చినవారు కావలెను. తక్షణమే గోలకొండ పత్రికాలయములో దరఖాస్తు పెట్టుకొనవలెను.

ఆంధ్ర విద్యాలయం

౧ ఆమర్దాదునుండి పాఠశాల ప్రారంభమగును. ఆంధ్రులు వీలైనవారందరు తమ పిల్లలను ఈమిడిల్ పాఠశాలలో చేర్పవలెను. ట్రెయినింగు పొందిన హెడ్మాస్టరు దట్టమైన ఇతరోపాధ్యాయులను నియమించినాము. ప్రతిపిల్ల ప్రతివిద్యార్థియొక్క విద్యాపరిస్థితినివారి జనకులకు తెలుపుచును, ఉత్తమవిద్యను ఇప్పింతుము. మంచి స్థిరముగు భవనములో పాఠశాలను ఏర్పాటుచేయుటకు కట్టిప్రయత్నములు చేయబడుచున్నవి. ఈఅవకాశమును హా నగరమందలి యాంధ్రులు వినియోగించుకొందురని ఆశించుచున్నాము.

విద్యాలయ స్థలము

ఆంధ్రవిద్యాలయ మాధ్యమిక పాఠశాలను మోజంజాహీ మార్కెటునుండి నాంపల్లికిపోయే దారిలో లాల్పేషుట్ కట్టెలమండి పక్కనందులో నం. ౭౯-౫ బి. షరీఫ్‌మంజిల్ బంగ్లాలో స్థాపితమైనది.

ఇట్లు

సురవరము ప్రతాపరెడ్డి, వల్లూరి బసవరాజు } కార్యదర్శులు

బొంబాయి మహిళా విశ్వవిద్యాలయము పరీక్షా ఫలితములు

నారాయణగూడ ఉన్నత బాలికా పాఠశాల

ప్రవేశ పరీక్ష

II తరగతి (౧) వి. సరళ (౨) శకుంతల (౩) ఎల్. సరోజని (౪) ఎస్. సుశీల

పాసుతరగతి (౧) ఎల్. ఆర్. మీనాక్షి (౨) ఆర్. సుజాతాదేవి (౩) సావిత్రిదేవి.

ఎస్. ఎస్, సి. పరీక్ష

I తరగతి (౧) ఎమ్ సి రాజామణి II తరగతి (౧) ఎం. సుగంధ (౨) ఆర్; రాజలక్ష్మి III తరగతి (౧) రాజ్యే మాలతి. పాఠశాలనుండి పంపబడిన [౧౩]లో [౧౧] ఉత్తీర్ణులైరి.

ప్రైవేటు

జి. ఏ. పరీక్ష

కాదూరి హేమంత

ఎస్, వై. ఏ. పరీక్ష

రెడ్డి బుక్క సుమిత్రాదేవి

ప్రవేశపరీక్ష

సంఘం లక్ష్మీబాయమ్మ

పాలస్తీనాలో ధరలవై పరీత్యం

మధ్యప్రాచ్యదేశములో వస్తువులధరలు విపరీతముగా పెరిగిపోవుచున్నవని జాతీయరక్షణసంఘ సభ్యులు ప్రకటించినారు. అందీక్రింది వస్తువులధర లిట్లున్నవి, పండజార మణుగులకి మటం కోడి గ్రుడ్డునకి ఆరుఅణాలు, కోడిపిల్ల ఒక్కొక్కటి ౧ పౌను అగ్గిపెట్టె రెండున్నర శిలింగులనుండి అయిదుఅణాలవరకు అమ్ముబడుచున్నవి. బూట్లు జత ౩౦ రు ౧౫ లు.

వివిధ వార్తలు

రాజ్‌కోటనుండి వచ్చిన వార్త అనుబట్టి మే ౩౧వ తేదిరాత్రి ఒక స్టాఫుసింగుయండి వీరంగం, సొమ్ము ప్లేటుతుమున్న పోవుచుండగా, ౧౦ మంది దోపిడి గాండ్రుపోస్టుసంచులను దోచుకొనిపోయిరి, గార్డు అంతా డ్రైవరు, ఆస్పాదకుల్లో యున్న సొత్తును వారు దబ్బలుకొట్టిరి.

... ...

బాకర్‌గంజ్ జిల్లాలోని లావాయందు జూన్ ౩, ౪ తేదిలలో జరుగనున్న హిందూమహాసభకును బెంగాల్ ప్రభుత్వము వారు నిషేధించినారు.

... ...

సింధు ప్రభుత్వవిద్యాశాఖమంత్రి పీర్ యిలాహీబక్షుగారి భార్య యింటిముందు ఆయన బట్టలు వెట్టియుండు ఆదుర్చుదుండగా, అంతన్నరివాన్నారు న ఆమెతీని సర్దుబోయెను. వానిలో తోటాలు నిండియున్నది ఆమె గ్రహించలేదు ఎట్లో పొరపాటుజరిగినదో ఒకగుండు ప్రేలి ఆమెకుతగిలెను, ఆమె వెంటనే ప్రాణమువిడిచెను. ఈసమయము మంత్రికార్యాలయములోయున్న బక్షుగారికి తెలిసి వారువెంటనే వచ్చిరి. తరువాత రెండు దరువచ్చి బక్షుగారికితెల్పిరి.

... ...

దేశమంతా బట్టలకరువు తాండవమాడుచున్నది. యుద్ధానికిపూర్వము ఒకొక్క మనిషికి ఒకగజముబట్ట దొరుకుచుండేది యిప్పుడో నాలుగుగజాలు దొరుకుచున్నవి. అధికారులు మాత్రము దీక్షఒప్పుకోరు.

... ...

ఢక్కా కొట్లాటలవల్ల బజారులో మనుష్యులు తిరుగుటయే దుస్సాధ్యమైపోయినది. కొద్దిగానో గొప్పగానో యిండ్లలో నిలవయున్నవారు తింటున్నారు గాని ఏరోజుకారోజు కూలినాలిచేసుకొని జీవించేవారికి చాలాకష్టమౌతున్నది.

... ...

హైదరాబాదులో గణపతి అనే ఒక వ్యక్తికియు జమానిరేషనింగు పద్ధతి ప్రకారము దానికి యివ్వబడ్డ ఆహారమును పెట్టితే అదితిన నిరాకరించిందిట తక్కువపడిన దానిభర్తకి కొంతగడ్డికూడా కలిపి యిచ్చాడట యీకర్త్రీ వ్యాపారము వరకిరాదని ఆదిగూడా ముట్టలేదు యజమాని బెదరించచూచాడు అదివెంటనే మూటిపాణి తొండముతో పట్టి నేలకుకొట్టి చంపింది.

... ...

గాంధీగ్రాము వార్తలు

మహాత్ముని ఆరోగ్యము

బొంబాయి జూన్

మహాత్ముని ఆరోగ్యమునుగురించి ప్రకటనలు చేయుట మానుకొన్నప్పటినుండి వారి ఆరోగ్యము చాలామంచిస్థితిలోయున్నది. మూత్రపిండములు వ్యాధిపూర్తిగా అంతరించినది. ఇదివరలో వలె వచ్చినవారందరితోను మహాత్ముడు కులాసాగా కబుర్లు చెప్పుచున్నారు. రెండుమూడు దినములనుండి వారు చూడవచ్చినవారితో కొంతసేపు ఎక్కువగా మాట్లాడుచున్నారు. అందువల్ల వారి ఆరోగ్యముపై దానిప్రభావ మేమియు పడలేదు. శెటిసాయంకాలము పండిత హృదయనాథ్ కుంజ్రూ, శ్రీ ఏ. వి. ఠక్కర్ గారలు గాంధీగారితో చాలాసేపు ప్రసంగించిరి. ప్రార్థనానంతరము "రామరాజ్యము"నందలి కొన్నిరీళ్ళు మహాత్మునికి చూపబడెను.

ఆంధ్రమహాసభాధ్యక్షునిపైన నేరారోపణ

బెంగాల్ దినము సందర్భముతో ... ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీయుత ... రాయబహద్దర్ గారు ... బడిన నేరమును స్థిరపరచుటకు, ... ౧౯౪౪ నాడు ... చెప్పకొనుటకు తేదీ ఏర్పాటుచేసిరి-

బికనీర్ సంస్థాన ప్రధానమంత్రి యగు ... కె. కృపలానీగారు బికనీర్‌లో చాలా కష్టముగ యున్నదనియు, అట్లే యింకా కొన్నిదినములు యుండగలదని, ... భరించలేక తమ యుద్యోగమునుండి విరమించుకొన్నారు.

గ్రీకుప్రజలు కొత్త ప్రభుత్వము ... మంత్రివర్గాన్ని సంప్రదించుటకై వచ్చినారు. ప్రపంచమంతటా ... వచ్చింది ప్రస్తుతము బ్రిటిష్ వారు ... గ్రీకులు యుండిపోతున్నారు.

... ...

బెంగాల్ శాసనసభ సభ్యుడును, బెంగాల్ ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శియునగు ... నాథ్ చక్రవర్తిగారు తమపదవికి, ... శాసనసభ దర్భములో రాజీనామా నిచ్చిరి.

... ...

క్రైస్తవులకు గాంధీజీ సందేశము

బొంబాయి క్రైస్తవ జాతీయవర్గము వారిచే ఈ మే ౧౭తేదీన ఏర్పాటు చేయబడిన ౪౦౦ మంది గల సమావేశమునకు మహాత్ముడు యీ క్రింది విధముగా సందేశమును వ్రాసియిచ్చెను.

"మీరందరును జాగ్రత్తగావచ్చి నా ఆరోగ్యము కొరకై భగవంతుని ప్రార్థించుటకు నేను కృతజ్ఞుడను. భగవంతుడు తనసన్నిధి సేవలు తీసుకొనదలచినచో, మీరును, యింకా యితరులును చేసిన ప్రార్థనలకు తప్పక జవాబుయిచ్చును. దేవుడు మిమ్ములను రక్షించుగాక'

గాంధీజీ మహాపురుషుడు!

పోలిష్ మంత్రి ప్రశంస

అండన్ యందలి పోలెండుయొక్క వార్తాశాఖమంత్రి గురువారమునాడు 'ఇండియా' పత్రికల విలేఖరులను సమావేశపరచి, ఆసమావేశములో పోలిష్ బిడ్డలను గురించి ఇండియాయందు తీసుకొనబడుచున్న శ్రద్ధను అభినందించుచూ గాంధీజీ యీ కాలమునకు మహాపురుషుడని పలికిరి.

జయకర్‌కు గాంధిగారిజాబు

జయకర్‌గారికి గాంధిగారువ్రాసినజాబు అమెరికాయందును; బ్రిటన్‌యందును పత్రికలలో ప్రకటింపబడినది.

బయటనుండి హైదరాబాదుకు రైలుమీద వచ్చి మూడు రోజుల కంటే ఎక్కువ కాలము ఉండే ప్రయాణీకుల కొరకునూ, మరియు హోటళ్లలో గాని, యితర చోట్లలోని భోజన సౌకర్యములు లేని వారలకు 'కియాస్క్' వద్ద రేషను కార్డులను ప్రయాణీకులకు ఇచ్చుటకు రైల్వేస్టేషనులో తగు ఏర్పాట్లుచేయబడినవి.

అటువంటి ప్రయాణీకులు రైలు టిక్కెట్లు ఇచ్చివేయకముందే 'కియాస్క్' వద్ద రేషను కార్డు నిమిత్తం అడుగవలెను. రేషనింగు ఆఫీసర్లు అడిగే సంగతులన్నియు, అనగా ప్రయాణీకులు పట్టణములో వారు ఉండే నివాసములు, వగైరావిషయాలను తెలియపరచవలెను. వారివద్ద యిదివరకే హైదరాబాదు, సికిందరాబాదు, రేషను కార్డు ఉన్నచో వారు 'కియాస్క్' వద్ద రేషనుకార్డును పుచ్చుకొనకూడదు.

హైదరాబాదు, సికిందరాబాదు హోటళ్లలో భోజనము చేయువారైనను, రేషను కార్డుతో నిమిత్తంలేదు. ఎందువలసనగా రేషనుకార్డును వారినుంచి అడుగకుండనే హోటళ్లలో భోజనము పెట్టబడును. రైల్వేస్టేషను వద్ద ఏకారణము చేతనైనను రేషనుకార్డును పుచ్చుకొనుటకు ఇష్టములేకపోయిన యెడల వారి నివాసస్థలములలో ఉండు వార్డు రేషనింగు ఆఫీసులవద్దకు వెళ్లి రేషను కార్డులను తీసికో వచ్చును.

పత్రిక

౧౪ సోమవారము

నిరుద్ధ జాతుల విద్య

అంటరాని వారిని హరిజనులని గాంధీ గారు పేరుపెట్టినారు కాని హైదరాబాదులోని హరిజనులు తమ సంఘానికి "పన్త్" నిరుద్ధజాతులు పెద్ద్యాలువర్గాలు, ఆది హిందువులు, డిప్రెస్సుడ్ తరగతులు అని నానావిధాలుగా నామకరణములు చేసుకొన్నారు. నిరుద్ధజాతులవారి విద్యా మహాసభ హైదరాబాదునగరములో ౧౨ దినాల క్రిందట జరిగెను. మాకు అధ్యక్షోపన్యాసాన్ని ౪ దినాల నాడు పంపిరి. ఇతరవివరాలు తెలుపలేదు. కాన అధ్యక్షోపన్యాసాన్నే పురస్కరించుకొని వారి విద్యాస్థితిని గూర్చి చర్చింతుము.

అధ్యక్షోపన్యాసముబహుదీర్ఘముగా ౫౨ పుటలలో ముద్రితమైనది. ఈకాలములో ఇంతదీర్ఘోపన్యాసాలనుఓపికతో వినువారు చదువువారుఅరుదు. ముప్పాతికభాగము యితర విషయాలతోను ఇంగ్లీషు ఉదాహరణాలతోనునిండినది.

అసలువిషయము ౧౫ పుటలలో నున్నది. ఆదేమనగ కావలసినది హైదరాబాదు ప్రభుత్వమువారు సంవత్సరానికి 3 లక్షల రూపాయీలను నిరుద్ధజాతుల విద్యకై కొన్ని సంవత్సరాల క్రిందట ప్రత్యేకించినట్లు మాకుజ్ఞాపకము. అదేకాలములో ఆదిహిందూ సోషల్‌సర్వీస్ లీగు వారిచే నడుపబడు బళ్ళన్నింటిని వాటిని నడుపుచుండిన యిద్దరుముగ్గురు పెద్దలు ప్రభుత్వానికి కొంతపైకము తీసుకొని అమ్మివేసిరని వింటిమి. ప్రభుత్వమువారు వాటిని నడుపుటకు సిద్ధమైనందులకు నిరుద్ధ జాతుల వారున్నూ సంతోషించిరి. తర్వాత యేమైనదో కాస్త విద్యాశాఖవారి నివేదికలో తెలుస్తూవచ్చెను. ఏయేటబళ్ళసంఖ్యయూ విద్యార్థులసంఖ్యయూ తగ్గుచూ వచ్చినట్లువాటిద్వారా తెలియవచ్చెను

ఈ హైన్యస్థితినిగూర్చి అధ్యక్షులున్న నిరుద్ధజాతి నాయకులును నగు ఏ. బి శ్యామసుందర్ బి. ఏ. గారు తమయుపన్యాసములో స్పష్టముగా గట్టిగా విమర్శించినారు. ప్రభుత్వమువారు నిరుద్ధజాతులకు సాయపడలేదు సాహుకారువారివలె ఆర్భాటముచేసిరి. అదివట్టి ప్రచారపు ఆర్భాటమే. ఉత్త "ప్రాపగండా"యే అనివారు మాటి మాటికన్నారు. దానికి తగినకారణాలకూడా చూపించినారు. వారిట్లన్నారు.

"౧౯౩౧లో హైద్రాబాదు ప్రభుత్వమువారు నిరుద్ధజాతులవిద్యను తమవశమందు తీసుకొన్నప్పుడు మావారు ఒక సభచేసి ప్రభుత్వాన్ని ప్రశంసించి ఇతర భారతీయ సంస్థానాలకూడా ఇట్లే అనుకరింపవలెనని కోరిరి.

"ఇతర చాలా గొప్ప ఉపకారాలు నిరుద్ధజాతులకు చేసిరి కాని హైదరాబాదులోనే ఉన్న దాన్ని కూడా నిలుపలేదు.

"౨౫ బళ్ళను మావారు స్థాపించిరి. వాటిని హైదరాబాదు ప్రభుత్వము తీసికొనెను. ఇప్పుడవి తగ్గుచూ తగ్గుచూ ౧౮ వరకు వచ్చినవి. ఈబళ్ళలో విద్య అధ్వాన్నము. ఇందుచదివిన పిల్లలను ఏబళ్ళలోను తీసికోరు మా బాలురకు సర్కారీబళ్ళలో జీతం మాఫీ యిచ్చుట లేదు దానికై సకె మొహతెమింకచ్చేరీలో వ్యవహారం చేయవలెనట!

"విద్యపై కేవలం లక్ష ఇరువదినాల్గు రూపాయిలే వ్యయం చేయుచున్నారు"

ఇవి వారు తెలిపిన కొన్ని విశేషాలు. ఇవన్నియూ శోచనీయ పరిస్థితులు. కొన్ని ఉర్దూపత్రికలు పలుమారు నిరుద్ధజాతి విద్యపై కట్టలు కట్టలుగ సంపాదకీయాలు వ్రాసి చిత్రవిచిత్రముగ పరిస్థితులను చిత్రించియుండిరి. వానిప్పుడేమంటారో? అంతా అబద్ధమంటారో యేమో?

నిరుద్ధజాతులు ౪౦ లక్షలపైగనున్నారని అధ్యక్షులన్నారు. అందు ౪౦ శాఖలున్నవని ఇతర నాయకులనే వారు. ఈ జాతులలో ౬౫ గొప్పలోపమున్నది. వీరికి బహునాయకులున్నారు వారందరూ ఇరుచుమించు పదవులకు ప్రాకులాడేవారు. ఎవరినైనా పెద్దను చేస్తే వారికి సలహాబోర్డుల పెద్దరికము, లేక సహాయ సభ్యత్వము లేక శాసనసభలో స్థానములేక ఉద్యోగము చూపినంతనే తమ సంఘ సేవాకార్యాన్ని విసరివేసి ఆపదవులవెంట పరుగులు తీస్తారు. నేను నిస్వార్థిని. నాజీవితము నాసంఘానికే అర్పించినాను నాకు బిరుదులువద్దు. నాకు పదవులు వద్దు అని గట్టిగా నిలబడు నాయకులు కానరారు. అట్టివారుండినచో సంఘముగా నేర్పడి పాఠశాలలను తమ వశమందుతీసుకొని ప్రభుత్వమునుండికొన్ని లక్షల ద్రవ్యాన్ని ప్రత్యేకించి తీసుకొని నడిపించుట అవసరము.

ఒక విద్యయే ప్రధానంకాదు ఓనమాలు అలిఫ్బేలు వారికి నూరిపెట్టవు. వారికే వృత్తివిద్య చాలాఅవసరము- దానిపై ఎక్కువ వృద్ధి ప్రసరింపజేయవలెను.

విద్యలు వచ్చినచాలదు. ఈజాతులలో సాంఘికలోపాలు పోవలెను. సంస్కారము బాగాకావలెను. పూర్వమునుండి హిందువులు వీరిని అణచిపెట్టి ఘోరమగు పాపం అన్యాయంచేసినారు. అధ్యక్షులిట్లన్నారు.

"ఒక కాలములో మావారి కండ్లలో సలాకులుపెట్టి కాల్చినారు. చెవులలో సీసముపోసినారు"

దీనిలో కొంతసత్యమున్నది. అయితే ఈ ఘోరాలు ఒక నిరుద్ధజాతులపైననే చేయలేదు. శూద్రులందరికీ వేదాలు చదివితే నాలుకలు కోస్తాము, వింటే చెవులలో సీసము కరిగించి పోస్తాము, కంఠపారముచేస్తే గుండెలను చీల్చివేస్తాము అని హిందూ శాస్త్రాలలో ఋషులు, మునులు, వ్రాసిపెట్టిరి. శూద్రులకన్న మరింత ఘోరముగా నిరుద్ధజాతులను కష్టపెట్టినది నిజమే.

హైదరాబాదులో ఈజాతులు ౪౦ లక్షలవరకున్నవన్నారు. ఈ సంఖ్యను బట్టి ఒక చక్కని సవాలును అధ్యక్షులవారు వేసినారు. హైదరాబాదు భావి రాజ్యాంగ శాసనసభలోను ఇతరసమితులలోను, అంతటా హిందువులకు నూటికి ౫౦ స్థానాలు ముస్లిములకు నూటికి ౫౦ స్థానాలుండునని ప్రభుత్వము నిర్ణయించెనుకదా. ౧౫ లక్షలమంది యగు ముస్లిములకు, మొత్తముజనసంఖ్యలో నూటికి ౧౦ మందికిం మతస్థానానికి. నూటికి ౫౦ వంతున స్థానాలిస్తే ౪౦ లక్షల జనసంఖ్య మొత్తం జనసంఖ్యలో నూటికి ౨౫ మందివంతునుండిన నిరుద్ధజాతులకున్ను స్థానాలివ్వవలెకదా [illegible] నివారన్నారు ఏ అయిదు స్థానాలనో వారి మొగాన పారవేస్తే తృప్తిపడుతారా అని ప్రశ్నించినారు. ఇది న్యాయమైన కోరిక నిరుద్ధజాతులకు హిందువులమీదకానీ, ముస్లిము మీదకానీ, ప్రభుత్వముమీదకానీ విశ్వాసము లేకున్నా లేకపోయినా వారు ప్రత్యేక ప్రాతినిధ్యము కోరితే యిచ్చుకొనవలసివస్తుంది.

తుదిలో ఒక చక్కని తర్కాన్ని అధ్యక్షులు ప్రయోగించినారు. ౧౮ ఏండ్లక్రిందట హైద్రాబాదునుఆదర్శముగా తీసుకొనుడని యితరసంస్థానాలను కోరుతూ తీర్మానించగా ఈనాడు హైద్రాబాదుచేసిన దేమిన్నీలేదు వట్టి ప్రచారముతప్ప మరేమీలేదు. కాని తిరువాన్కూరు, ఇండూరు, బరోడా, మైసూరు, కొచ్చిను, కొల్హాపూరు, సంస్థానాలు చాలా చాలా శాసనాలు చేసి నిరుద్ధజాతుల కుపకారముచేసినవి అన్నారు గాల్వవినారు శాసనము ఎత్తిపారవేసిన హైదరాబాదు శాసనసభనుండి ఈ శతాబ్దములో ఏమైనా సంస్కరణాలను అభిలషించుట పగటి కలలు కనుటయే! ముందు శాసనసభలలోను ఎక్కువ లాభము కానరావటము స్పష్టమే. ఇకేమిచిక్కు. దేవునినమ్మితే వాన్ని ప్రార్థించండి.

[illegible]

కొన్ని [illegible] లు

చిరకాలమునుండి రాష్ట్రము యొక్క అన్ని ప్రజాసంస్థలు విన్నాపించుచున్న ప్రభుత్వమువారి విద్యావిధానమునందు తెలుగు, మహారాష్ట్రము, కన్నడములకు తగిన స్థానము లేదని ఆందోళనము చేయుచున్నవి. ఈ లోపములున్నందున విద్యావిధానమువల్ల ఉర్దూమాతృభాషగాని బాలబాలికలు మాతృభాషయు ప్రాంతీయోపభాషయు పోవుచున్నవి బాలికలకు జన్మసిద్ధమైనహక్కు లేకుండాపోయినది ఈ ఆందోళన ప్రజలలో నానాటికీ ప్రభుత్వపు నీతియెడ అనుమానద్వేషిని పెంపొందించుచున్నది. ఈ పరిస్థితిని తొలగించుటకై ఉర్దూమాతృభాషగాలేని బాలబాలికలకు కనీసము మెట్రిక్యులేషను వరకైనా విద్యావిధానములో వారివారి మాతృభాషలలో విద్యగరపుటకు ప్రభుత్వమువారి నైతిక విధియని ఈ మహాసభవారు అభిప్రాయపడుచు వెంటనే ప్రభుత్వమువారు తమవిద్యావిధానములో మార్పుచేయవలెనని హెచ్చరించుచున్నారు.

ఏకరాష్ట్రమున రాజకీయాశ్రితులయిన ప్రభుత్వము ఆనందించినను పైఖరి కఠినముగానున్నది. ఆనాగరికమైన ఈ పద్ధతి వదలవలెనని ఈ మహాసభ ప్రభుత్వమునకు సూచిస్తున్నది.

వెంటనే ఈ దిగువ కనీససౌకర్యాలను కలిగించుట అవసరమని ఈ సభప్రభుత్వమును పలుమాఱు నిష్కా[illegible].

(౧) రాజకీయ ఖైదీలను ఒక ప్రత్యేక తరగతిగా పరిగణించి పుష్టికరమైనట్టియు, ఆరోగ్యకరమైనట్టియు హితమైనట్టియు, భోజనము
(౨) చదువుకొనుటకు వార్తాపత్రికలు పుస్తకాలు వ్రాసుకొనుటకునగు సాధనాలు
౩. ఆటలసదుపాయాలు.
(౪) నెలలో కనీసము రెండుసార్లు బంధుమిత్రులను సందర్శించు అవకాశము,
(౫) వారమునకు ఒకసారియైనా ఉత్తరప్రత్యుత్తరాలు జరిపే అవకాశము,
(౬) వారి శక్తిసామర్థ్యముబట్టి పని,
(౭) న్యాయస్థానముల విచారించి శిక్షపడని రాజకీయ నిర్బంధితులు కుటుంబాలకు వారి కుటుంబ భరణమునకు అవసరమైనభృతి ఇవ్వవలెనని ఈ సభవారు ప్రభుత్వమునకు సూచిస్తున్నారు.

మతకులపార్టీ దృష్టి లేక కేవలము జాతీయాశయములతో ఏర్పడిన స్టేటుకాంగ్రెసు సంస్థపై ౧౩౪౭ ఫసలీలో ప్రభుత్వము పెట్టిన నిషేధము ఇంతవరకు తొలగించలేదు ప్రభుత్వము యొక్క పైఖరి ఎట్లు ఈ మహాసభ వారు తమతీవ్రనిరసనను ప్రకటించుచున్నది. పైవిధమైన నిషేధ ప్రజాసంఘములు స్థాపించుకొను హక్కుకే భంగము కలుగుచున్నది. కావున ఇట్టి నిషేధము తొలగించుటకు ప్రభుత్వమును [illegible] ఈ మహాసభకోరుచున్నది.

ధాన్యము లేని రైతుల నుండి నిర్బంధముగా ధాన్యము వసూలు చేయుటచే ప్రజలకు కలిగిన ఈక్రిందికష్టములను ప్రభుత్వదృష్టికి ఈ మహాసభ తెచ్చుచున్నది

(౧) తమకు ధాన్యము లేకపోవుటచే రెండుమూడురెట్లు అధికధరలతో బ్లాకుమార్కెట్టునుండి కొనితెచ్చియిచ్చినారు.
(౨) కొని తెచ్చియిచ్చుటకు కూడా ధనము లేని రైతులు పశువులను నగలను అమ్మినారు.
(౩) తినుటకు కొన్నా గొప్పొవున్నవారి వద్దనుండి, ఉన్నదంతా బలవంతముగా తీసుకొనిపోబడినది.
(౪) ఒక ధాన్యమునకు బదులు ఇంకొక ధాన్యము ఇవ్వుమని బలవంతపెట్టి తీసుకొన్నారు.
(౫) ఇవ్వలేనివారిలో కొందరిని బహిరంగముగా యెండపై బండలు, పెట్టి నీంటిలో పెట్టినారు.

ఇట్టి నిర్బంధముతో కాక, సామరస్యముగా ఈ లేవీధాన్యము వసూల్ల సందర్భమునజరుగుచున్న ఈక్రింది ప్రధాన లోపములను ప్రభుత్వము గమనించవలసినదిగా ఈ మహాసభ కోరుచున్నది.

(౧) పంటల అంచనా విషయంలో స్థానికాధికారుల ఎక్కువ అంచనాలు తయారుచేసి రైతులకు విపరీతనష్టము కలిగించుచున్నారు.
(౨) ప్రతిపల్లె ధాన్యానికి కొద్ది మొత్తము తక్కువైనా పరవాలేదని ప్రభుత్వపుధరలు [illegible] పంచుపల్లెల పటేలు, పటువారీలు తమకుదగ్గరి [illegible] సేద్యములు నాలుగుసేర్ల నుండి (౧౦) సేర్లవరకు హెచ్చుగా వసూలు చేయుచున్నారు ఇట్లు వసూలుచేసిన ధాన్యములో కొంతమాత్రం పటేలు, పటువారీలు తమభాగము ధాన్యము చెల్లించుకొనుటకై కొంత మిగుల్చుకొనుచున్నారు.
(౩) గ్రామాలనుండి ధాన్యాన్ని గోదాములకు తెచ్చేటందుకు పంపుటకు ఖర్చులను రైతులనుండి తీసుకొనుచున్నారు. డబ్బు చెల్లించుటతో అంచాలు తీసుకోవటము జరుగుచున్నది. సిద్దాపల్లె సేగేదారులు మొకలకు [illegible] ధాన్యము వసూల్ల విషయంలో గ్రామాలకు తిరుగుకవచ్చినప్పుడు ఇచ్చు మామూళ్ళు రైతులకిచ్చేడబ్బునుండి కోయబడుచున్నవి.
(౪) మినహాయింపు విషయంలో స్థానిక అధికారులు సెలవించి పంచుచున్న అధికారాలను ఉపయోగించక దుర్వినియోగం చేయబడుచున్నవి.
(౫) బరాయిదారు వసూళ్ళకు లేవీధాన్యమునకియవలసిన డబ్బునే వసూలు చేయుటకు ప్రయత్నించబడినవి.
(౬) గోదాములవద్ద ఈ క్రింది చిక్కులు జరుగుచున్నవి.
(అ) ధాన్యము సరియైనదని లాదరి సాలతో హెచ్చుగా తీసుకోవటం జరుగుచున్నది. ధాన్యము మంచిచెడ్డలను నిర్ణయించే అధికారము గోదాముల ఏజంట్లకు ఇచ్చుటచే వారికి అంచములిచ్చినగాని మంచిరకంధర్మం చులలేదు.
(ఆ) రైతుల అంచాలిస్తే త్వరలో గోదాములలో వేయుటం, లేకున్న 3, ౪ రోజులు పడిగాపులుంచటం జరుగుచున్నవి.
(ఇ) ధాన్యము చెల్లించినట్లు ఛిటిలించను ఇచ్చినగాని త్వరగా ఇవ్వబడవు.
(ఈ) ఈ ధాన్యము చీటీలనిచ్చి డబ్బు తీసుకొనుటకు కూడా అంచము లివ్వవలసి వచ్చుచున్నది.
(౭) తాలూకాలోని రైతులందరు గోదాములకే తమ స్వగ్రామములతో ధాన్యము తెచ్చి ఇవ్వవలసివచ్చుటచే కొన్నిగ్రామములను 30 నుండి ౪౦ మైళ్ళదూరమునుండి ధాన్యము తాలూకాకేంద్రమునకు తెచ్చుటకై అధిక వ్యయము ప్రయాసలకులోను నగుచున్నారు. తాలూకాలో కనీసం మూడు గోదాములైనా ఏర్పాటు చేయవలయును.

పంటలు చాలాభాగము చెడిపోయిన ఈ సంవత్సరము పైవిధమైన లేవీవల్ల పంటలు పోయిన ప్రదేశాలలోని పేదరైతుల ధాన్యము లేకపోయినది. ఇప్పుడే ధాన్యం కొరతకలిగి [illegible] ముందు ఏమౌతుందోననే భయము, ఆందోళన గ్రామప్రజలయందు ఆవరించియున్నది.

ప్రభుత్వము రైతులవద్దనుండి చౌకగా ధాన్యం తీసుకొనుటకు పరిమితమయినవిధానమైనా ఇక పెద్దస్కీమును ప్రజల సహకారముతోకుండా రేషనింగుల ద్వారానే ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించుట చేతనే ఇట్టి ప్రమాదకర పరిస్థితి ఏర్పడినదని ఈ మహాసభ ప్రకటించుచున్నది. గ్రామకమిటీలలోని రైతులు ఎక్కువగా ఉండకపోవుటచే వారిని కాక పటేలు పటువారీల చెప్పు చేతలలో నుండే వారినే నియమించుకొనుటవల్ల ఈ కమిటీలవల్ల ప్రజలకు ఎట్టిలాభముకలుగుట లేదని ఈ సభ అభిప్రాయపడుచున్నది. తాలూకా, జిల్లా, రాష్ట్ర ఆహార సలహాసంఘములలో ప్రజాప్రతినిధులకు స్థానము లేకపోవుటచే స్థానికాధికారులచర్యలు కట్టు లేక ప్రజలకెంతో అసౌకర్యోదయము అగుచున్నది.

[illegible]

ఆబీ, పులాసల లేవీ ధాన్యానికి ప్రభుత్వము చాలాతక్కువధర లిచ్చుటవలన రైతులకు పెద్ద దెబ్బ తగిలినది. ఇప్పుడు ప్రభుత్వము ధాన్యానికి కంట్రోలుధరలు హెచ్చించినారు. ధాన్యపుధరలను కూడా హెచ్చించినప్పటికీ మార్కెటుధరలకంటె తక్కువగానున్నవి. ఈ విధముగా ఉంచుటానికి ఏవిధకారణం కనపడదు. వ్యాపారస్థుల ఖర్చులకంటే ప్రభుత్వపు గోదాములఖర్చు ఎక్కువవరుంచరు. ఉంచవలసినపని లేదు. అందుచేత లేవీ ధాన్యానికి తక్కువధరలు నిర్ణయించడముచే ప్రభుత్వము లాభాలుతీస్తున్నదని సంశయము కలుగుచున్నది.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము నూతనముగా చేసిన మార్పులు, ధాన్యంవసూళ్ళ సిద్ధాంతములోని లోపములను సవరించుటకు బదులు మరింత లోపభూయిష్ఠముగుటకు తోడ్పడినవని ఈ సభ అభిప్రాయపడుచున్నది.

గ్రామప్రజలకు రానున్న ప్రమాదకర పరిస్థితుల నుండి రక్షించుటకు ఇప్పటికైనా ఈక్రింది సూచనలు అమలు జరుపవలసిందని ఈమహాసభ కోరుచున్నది.

౧ ప్రతిరైతులకు తనకుటుంబ, వ్యవసాయకపనులకు పోను మిగుల ధాన్యమునే ప్రభుత్వము తీసుకోవాలి. రైతుకుటుంబాలు తమవరాలకై మినహాయించవలసిన ధాన్యాన్ని నిర్ణయించుటలో బొంబాయిరాష్ట్ర ప్రభుత్వముయొక్క ధాన్యపువసూళ్ళ స్కీములోని ఈక్రింది సూత్రాలు అంగీకరించి అమలు జరపాలి

ప్రతిరైతు కుటుంబానికి ౨౪ ౧/౨ మణుగులు ధాన్యాన్ని మినహాయించి మిగిలిందిమాత్రమే తీసుకోవాలె. ప్రతితాలూకాలోని భూమిస్థితి సాధారణముగా పండు ఆహారధాన్యము మొదట్టి సగటున ఎన్నిరూపాయలు ధరం భూమిలో ౨౪ ౧/౨ మణుగుల పండేది నిర్ణయించి ఆ తాలూకాలో అన్ని యకరముల పై ధాన్యపువసూలుచేయరాదు. పంటలు చెడిపోయినచో అంచనాలోట్టి ప్రత్యేకమినహాయింపు లీయబడవలయును.

౨ ప్రభుత్వము ప్రకటించిన మినహాయింపులను క్రమముగా అమలుజరిపించి ధాన్యమిచ్చుకోలేని వారివద్దనుండి నిర్బంధ వసూళ్ళను పూర్తిగా నిలిపివేయాలి.

3 అంచనాలు నిర్ణయించుటకు తగు శ్రద్ధతీసుకోవాలి పంటకోయకముందే గ్రామపంచాయతి సహాయంతో పటువారి అంచనాలను నిర్ణయించాలి తహసీల్దారు లేక అతనిపైవారు తనిఖీలు గ్రామములో సంచారము చేసిన గ్రామములను ఆ గ్రామమునకే మినహాయింపు నిర్ణయించాలి.

౪ ధాన్యపు వసూళ్ళ విషయములో ఈతీర్మానములలో పూర్వోక్తన్న అక్రమాలను అరికట్టాలి. ముఖ్యముగా లంచగొండితనమును రూపుమాపుటకు ప్రత్యేకశ్రద్ధ తీసికోవాలి.

౫ గోదాములవద్ద ధాన్యము మంచిచెడ్డలు నిర్ణయించే అధికారము గోదాము ఏజంటుకు లేకపోయి పంచకమిటీసభ్యులకే ఇవ్వవలెను.

౬ గ్రామములోను కేంద్ర గోదాములవద్ద తూకము విషయములో రైతుల కన్యాయము కలుగకుండా చూచుటకై ప్రతినిధులనుంచుటకు అధికారము ఈ సభవారు [illegible].

౭ ఈస్కీము అమలు పరచటములో ప్రజాసహకారాన్ని పూర్తిగా తీసుకోవాలి. ఇందుకై గ్రామ కమిటీలలోనికి గ్రామప్రజల ప్రతినిధులను తీసుకోవాలి. తాలూకా, జిల్లా, రాష్ట్రఆహార సలహాసంఘములలోనికి ప్రధాన ప్రజాసంస్థల ప్రతినిధులను తగుసంఖ్యలో తీసికొని వాటిపలుకునాటించవలయును.

౮ మార్కెటు కొనుగోలుధర కంటె లేవీధాన్యపుధరలు తక్కువయుండక దానితోసమానంగా లేవీధాన్యపు ధరలు హెచ్చింపబడవలయును.

౯ హెచ్చుధాన్యం పండించేవారినుండి ఒకే ధాన్యం వసూలుచేసే సూత్రాన్ని అంగీకరించుచూ, ఈ సంవత్సరము పంటలు చెడిపోయిన ప్రత్యేక పరిస్థితులలో లాభ లేవీ రేట్లను ఈక్రింది విధంగా మార్చాలి.

౧ యకరంవరకు పూర్తి మినహాయింపు
౧ " నుంచి 3 యకరాలవరకు ౧ మణుగు
3 " ౫ యకరాలవరకు ౨ "
౫ " ౧౦ " 3 "

౧౦ ఎకరాలపైన ౪ మణుగు [illegible] తీసికోవాలె ౬ ఆణాల లోపల పంటకు పూర్తిగా ౧౨ ఆణాలలోపు పంటకు సగం మినహాయింపు యివ్వాలె.

మరణము

రాజా శ్యాంరాజ్ బహద్దర్ యిలాకా బాలాపూర్ జాగీరు గ్రామ పెంకద్దం మాలీక్. వెంకటలక్ష్మారెడ్డి గారియింటిలో అనసూయా బాయి 25 తేదీ 1353 ఫ మంగళవారము నాడు లేలక్టి ఆమరుదినము అనగా 26 తేది 1353 బుధవారము నాడు ఆమె మరణించెను.

(సం) వెంకట లక్ష్మారెడ్డి.

బలహీన పిల్లలకు

డాంగ్రే బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను.

ఆరోగ్యము నిచ్చును

ఇ ఫా టో

రాబోవునంతతిని సంతోషకర మైనదిగను

ఆరోగ్యకర మైనదిగను తయారుచేయుడు

శిశువులయొక్క మృదు వైన జీర్ణకోశములను దృఢ పరచును. మరియు వారిని అన్ని విధములైన శిశురోగ ములనుండి కాపాడును పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయో జనకరమైనదని నిరూపించ బడినది.

అన్ని చోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైదరాబాదు - దక్కన్

ప్రదర-సుధారిణి (స్త్రీలకు వరప్రసాదిని)

ఈమందు యెటువంటి తెలుపు, ఎరుపు, పచ్చని ప్రదర సంబంధములకును రామ బాణము. నూతనమేకాక పురాతనవ్యాధినికూడ గ్యారంటిగ కుదుర్చును- పైమం దును ఒకసారివాడిన మీరేగుణము తెలియగలదు. వెల రూ. 2-8-0

పుష్టి సుధాచూర్ణము

మూత్రముతో లేక స్వప్న ములో వీర్యము పోవుచున్న చో నీచూర్ణము దానిని గట్టిపరచి శక్తిగలుగజేయును. ఎటువంటి పలచని ధాతు వునుకూడ కుదిర్చి గట్టిగాజేయును సంభోగ సామర్థ్యము లేనివారికి యిది అమృ తమువంటిది. వెల రూ. 2-8-0

ప్రాణ నాధ ఫార్మసీ

ఏజంట్లు— నలినీకాంత్ అండ్ బ్రదర్సు

3199. పాతజైల్‌రోడ్డు సికింద్రాబాదు.

చర్చిల, కాప్రేడ స్టాలిన్

ఈయిద్దరు ప్రముఖుల అలవాట్లలో చుట్టత్రాగటం ఒకటి

చుట్టత్రాగటం సౌఖ్యకరమైన అలవాటు.

పైలట్ కరోనా

సౌఖ్యప్రదమైన చుట్ట. దీనిని వాడండి.

స్వామి సన్సు

ఆబిద్ రోడ్ — హైదరాబాద్-దక్కన్

చౌరండి

"సింహైకు"

వస్తువులు

"చార్‌మినార్" బ్రాండు

GENUINE DOUBLE BOILED ... OIL

అన్నిచోట్ల అమ్మబడును—

జేరాకా డి.వి. లిన్సీడ్ ఆయిల్, ఫర్నీచర్ పాలిష్ పెయింట్లు, వార్నిష్, ఫినైల్ ఫర్నిచర్ క్రీమ్ మొదలగునవి.

సోల్ ఏజంట్లు—

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

B N. Publicity) ఫోన్ నం. 1527

కననా బాలా

మరియు

భారతీ దేవీ

యొక్క అత్యానందకరమగు పాటలు వినుటకై హాస్పతాల్, వాపస్ యొక్క నూతన రికార్డులు కొనగలరు. ఇవిగాక హమారీబాత్. పైగాం, శకుం తలా, తగ్దీర్, ఖానూన్, బక్స్సిరి, నర్సు మొదలగు రికార్డులుకూడా వచ్చినవి.

వెంటనే విని ఆనందింగలరు.

బి.జి. చినులి

చార్‌మినార్ కింగ్‌కోటి, ఆబిద్‌రోడ్డు-హైద్రాబాదు

శాఖలు:- కేసరీబిల్డింగ్ నిజాంసాహీరోడ్

[illegible]

హానీమాన్

హోమియోపతిక్ దవాఖానా

సాగర్‌టాకీసు ఎదురుగా

హైద్రాబాదు-దక్కన్

నమ్మకమైనమందులు!! సర్వశరణం!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములు గాగాని పొడి రూపముగా గాని అమ్మకమునకు సిద్ధముగానుండును

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు చిన్నతోలుపెట్టెలు, జేబుపెట్టెలు హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద

దొరకును

Khanand sons

రఘునాథ్ మల్

బ్యాంకర్

ఆబిద్‌రోడు హైద్రాబాదు దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు—

జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.

[illegible] హైద్రాబాదు దక్కన్

Namco- Superior Soaps

NAMCO BAR

NAMCO PRODUCTS INDIA

SALES OFFICE ... INDIA

శ్రీరామకృష్ణ ప్రకృతి చికిత్సాలయము

మునులతోట. రేపల్లె తాలూకా గుంటూరుజిల్లా.

యిచటఔషధములు ఆపరేషన్లు, యింజక్షన్లతో నిమిత్తము లేకుండ యోగవ్యాయామ, వివిధప్రకృతి చికిత్సావిధానములచే కుష్ఠు, బొల్లి, ఉబ్బసము, క్షయ, మూర్ఛలు,పిచ్చి,నపుంసకత్వము, వంధ్యత్వము, మరియు సుఖవ్యాధులు మొదలగు మానవులకు సంక్రమించు సమస్తశారీరక, మానసికరుగ్మతలు నివారింపబ డును. మరియుస్థూలదేహులు సన్ననివారుగను, దుర్బలశరీరులు బలిష్టులుగను, అందవికారులు సౌందర్య వంతులుగనుచేయబడు దురు. సుఖప్రసవమును గోరుగర్భవతులు ప్రసవించుటకు 2-3 మాసములుముందుగా చికిత్సాలయమునకు చేరుకొనవలెను.

వివరములు కోరువారు 0-6-0 పోస్టుబిళ్లలు పంపిన "ప్రకృతి వైద్యమను" గ్రంథము పంపబడును.

డా. జె. సి. ఘోష్, ఎం. ఎ.

ఎఫ్, సి. యస్, (లండన్) [illegible]

ఆయుర్వేద శాస్త్రి, భాగల్పూర్ [illegible]

[illegible] రసాయనిక శాస్త్రజ్ఞులు

ప్రకటన

16-1-1944 నుండి శ్రీ [illegible] గుంటూరుజిల్లా [illegible] రాజధానిలో [illegible] సంతోషముతో తెలుపుచున్నాము

కనుక, మా ప్రోత్సాహకులు, ఏజంట్లు, గ్రాహకులు, [illegible] సహకారము చేయుచుండగోరుచున్నాము

మా ప్రోత్సాహకుల [illegible]


మృతసంజీవని	11 ఔన్సులు	3-0-0	[illegible]	8 ఔన్సులు	1- 8-0
మృతసంజీవని	22 ,,	5 8-0		16 ,,	12 0
చ్యవనప్రాశ	1 సేరు రు 6 అర్ధసేరు రు 3 పావుసేరు 1-8-0			24 ,,	4- 2-0

ఇతర ఆసవములు, అరిష్టములు 8 ఔన్సులబుడ్డి 1-2 0. 16 ఔన్సులు 2 0-0 24 ఔన్సులవి రు 2-14-0. వీటిలో [illegible]

సాధనౌషధాలయము

ఢక్కా (బెంగాల్)

ప్రఖ్యాతివహించినఆయుర్వేదౌషధాలయము



తల్లిదండ్రుల సహకారము

ఆంగ్లమూలకర్త - విభూతి భూషణ చక్రవర్తి, సహోపాధ్యాయుడు పకుర్ గాజ్, హెచ్. ఇ. పాఠశాల బెహారు

అనువాదకర్త - శ్రీ ఓగిరాల సుబ్బారావుగారు

విద్యాలయ శిక్షణ విధానమును విజయవంతముగా నిర్వహించుటకు తల్లిదండ్రుల సహకారము ముఖ్య ప్రాముఖ్యము వహించగలదు. ఇతర దేశములలోవలె ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారము పొందవలెను [illegible]

[illegible] ఉపాధ్యాయులు [illegible] తల్లిదండ్రులు (Parents) [illegible]

[illegible] ఉపాధ్యాయులు పిల్లలను ఆలస్యము (Late) [illegible]

[illegible] ఇంటిపని (Home Work) [illegible]

[illegible] గృహపాఠము (Home Study) [illegible]

[illegible] (Perfunctorily) [illegible]

[illegible] (accessiblity) [illegible]

[illegible] (Infallible) [illegible]

కాబట్టి విద్యాలయమువారిల్లి [illegible] సహకార [illegible] బోధనల సహకారము వాంఛింపని విద్యాసంస్థలేవిగాని యభివృద్ధి పొందవు. పోషకులు, బాలికా బాలకులు ఉపాధ్యాయులు తమతమకు సమాన బాధ్యతలుగల పాఠశాల [illegible]

సూ. ఈ వ్యాసము నా స్వానుభవఫలము—

శ్రీఉదయభారతీ గురుకులం

బెజవాడ

౧౯–౧౬– సం॥ బాలబాలికల వసతిపాఠశాల స్థాపితము ౧౯౩౯

మీ బిడ్డల విద్యాభ్యాసానికి సర్వథా యోగ్యకరమైన పాఠశాల సంస్కృతము హిందీ, తెలుగు, ఆంధ్రం నేర్పబడుతవి, కాశీ అడ్మిషన్ పరీక్షకు శిక్షణిస్తారు ఆహారం, శిక్షణ, భోధన, సంస్కారిం, ఉత్తమ గాతింటవి, క్లాసీక్లీవున్నవి. జూన్ ౧౯వ తేదీ తిరుగ ప్రారంభం వెంటనే ప్రిన్సిపాల్ పేర వివరాలను వ్రాయండి.

ఆంధ్ర కష్మె...

వి నో దా లు

- ౧౫౦ మంది బెజవాడ కమ్యూనిస్టులు వచ్చిరి
- రష్యా జీవితదృశ్యాలు చూపించిరి కానీ మనదృశ్యంగ లేమి?!!

కారణజేస్త ఈ వందమా మక్కి శని ఆదివారం రోజులలో ఆంధ్రమహాసభ భువనగిరిలో కోలాహలంగా జరిగింది. భువనగిరిగంజకు పశ్చిమదిశగా విశాలమైన దొడ్డమొక్క రమారమి ౨౦ గజముల వెడల్పు ౮౦ గజములపొడవుతో అమర్చబడెను. దీనికిదూర్పున విశాలమైనబయలులో మహాసభా సమావేశమునకై వేదిక కట్టబడినది. ఆవరణములో పడమటిత ఉత్తరదిశలలో ఉత్తరమున వాలంటీరు దళముల బసలు 'తూర్పున విజ్ఞానప్రదర్శనశాల' దక్షిణమున అధ్యక్షకుటీరము గాయి, ఆహ్వానసంఘ కార్యాలయములో అమర్చబడి యుండెను. వీని ప్రక్కనే దక్షిణముఖముగా "కస్తూరీబాయి" గేటు సింహద్వారముకట్టబడెను. మహాసభ సమావేశస్థలము ఏలాటి అలంకారములేకయు అలంకరింపబడినట్లుండెను.

ఈ యావరణలో విజ్ఞానప్రదర్శనశాల చాల ముఖ్యమయినది అసలు దీని, అధునిక రష్యాప్రదర్శనశాల అంటే సమంజసంగా ఉంటుంది.

ఈ ప్రదర్శనశాలలో పాకశమర్చిన తడికలు రమారమి (౨౦) గజములపొడవు వరుసగా కొన్ని చిత్రపటములు కొన్ని వివరములుగల వ్రాతలు అమర్చబడియు డెను వీనిలో మూడుభాగము స్థానము రష్యాచిత్రములు ఆక్రమించియుండెను. ప్రేక్షకులు, తెలిసి గడ్డములను, స్టాలిన్ మీసములను బాగా చూచారు వీని తరువాత "హిందూముస్లిం "ఐక్యత కావాలి" శీర్షిక క్రింద [illegible] చిత్రము ఈకరెంటికె ముద్యకొంచెము క్రిందుగా పి. సి. జోషిచిత్రమమర్చ బడియుండెను. గాంధీగారికి దీనికి విరుద్ధులనిగా బోలు ఏ చెకి స్థానమివ్వలేదు.

దీనితరువాత వంగరాష్ట్రములో కరువుచే బాధితులైనవారు ప్రదర్శింపబడి యుండిరి

వకటి రెండు చార్టులలో ఈ రాష్ట్రములోని ఒక్కసంఖ్యను వృత్తులను ప్రదర్శించిరి. మొత్తము మీద ఈప్రదర్శనములో ఆంధ్రవిజ్ఞానమునకుగాని, భారతీయ విజ్ఞానమునకంటే కమ్యూనిస్టు ప్రచారమునకు కావలసిన అధునికరష్యా జీవితము ప్రాముఖ్యతవహించి యుండెను.

వాలంటీరుదళములు ఇతర జిల్లాలనుండి కూడా వచ్చియుండెను వీరి మొత్తము సంఖ్య రమారమి రెండువందలు వాలంటీరులు తమ కర్తవ్యమును చక్కగా నిర్వర్తించిరి. వాళ్ళవల్ల అక్కడక్కడ జరిగిన లోపములు వారివి కావు. వారి కమాండర్లని ఈ కమాండర్లకు ఎర్రబట్టకో కట్టినపట్టీలు ఎడమ భుజము దాటించి కుడివైపు త్రిప్పి పెట్టి వేలాడు చుండెను, మొకటమూరమునుండి చూచిన ఒక కమాండర్ను చపరాసీ అనుకొంటిని కాని దగ్గరకు వచ్చిన తరువాత దాన్ని కమ్యూనిస్టుల రక్తరంజిత ముగు ఎర్రనిగుర్తని గుర్తించితిని.

వాలంటీర్లు తమ కప్పగించిన పనులను తెలివి లేకుండా జేయుచుండిరి. గాని వ్రమత సేవా భావము ఈ రెంటువారిలో ముఖ్యమని చెప్ప వచ్చును. వచ్చిపోయే ప్రతినిధులు గాని ప్రేక్షకులు గాని ఇతరుల అహంకారులు గాని వారి "హాయసంసే "కామిల్" చేయువారు వాల టీరులచేత తోసి వేయబడుటకో కర్రదెబ్బలకోగురి కావలిసి యుండిరి. ఈసభలో పాల్గొనిన ప్రముఖ మహాశయుడు నాటకశాలలో వాలంటీరు చేతికర్ర గురి యయ్యెను కాని దెబ్బ పడకముందే మరొకరు జోక్యము చేసుకొని వారించిరి. ఇవంతా "Red decipline) కావటంవల్ల కమాండర్ల ఆజ్ఞను పాలించవలసిన వాలంటీరులు నమ్రత (Courtesy) కవహించలేనపోతుంటున్నాయి.

నీటివసతులు పుష్కలంగా జేశారు. ఎక్కడ చూచినను ప్రతినిధుల బసలలోనేమి సభామంటపావరణములోనేమి భోజనశాలలోనేమి నీటితో నిండుకుండలు మాతలు మంతలు నీటిసప్లయిచేండి రోజుకు ౨౦ గంటలు నడుస్తూనే వుండేది

భోజనశాల సభావరణమునకు రెండు ఫర్లాంగుల దూరములో నిర్మింపబడినది ఈ బిస్కోపు కరువుకాలమైనప్పటికి ప్రతినిధులకు గాను ప్రేక్షకులకు, నాల్గణాల టిక్కెటుమీద, భోజనము పెట్టినారు. ఒక పంక్తిలో నిండా మందయున్న తరువాతే వడ్డన జరిగేది, అందరి భోజనం వెల్లిన తరువాతే ఎవరికైనా లేచుటకు వీలుండెడిది. ఈ నియమము చాలామంచిదే కాని ఒక పంక్తి పూర్తి గుటకు గాని అందరి భోజనము ఉద్యోగం గాని ఒక గంటకంటే యెక్కువకాలము పడు చుండవలసి వచ్చినది. ఈ విధానము కొందరు పత్రికా సంపాదకులకు, విలేఖరులకు కొంతయిబ్బంది కలిగించినది, వీరు తాము తొందరగా వెళ్ళిపోవలసినవసర

ముచు వాలంటీరులతో చెప్పుకొన్నను వారి నిర్బంధము తొలగలేదు.

ఈ మహాసభ సమావేశమునకంటే దీన్ని పురస్కరించి చేయబడినవి "జ్ఞానప్రదర్శనాలు" ప్రథమస్థానమును వహించినవి. ఈ ప్రదర్శనాన్ని జూదినాంక సీసో ఒక జాతరకు వెళ్లి వినోదాంము జాది చిత్రపట్టనిమించిరి. సభా మంటప సుమారుగా కూడిన జనసమూహము మొదటిరోజు రమారమి ఆయినవేలు, రెండవరోజు మూడువేలపైగా గ్లస్ వీరిలో నుంచి సభకువచ్చిన రమారమి మూడువందల ప్రతినిధులను ఒకవేళ బెజవాడకమ్యూనిస్టులను హైదరాబాదునుంచి వచ్చిన ఇతరులను మినహాయిస్తే మిగతవారంతా ప్రేక్షకులు". గ్రామీణులు - రైతుబిడ్డలు కార్మికులు, కర్షకులు" చంటిపిల్లలు, పెద్దపిల్లలు, అక్కలు అవ్వలూ వీరందరిని బుర్రకథలు తందానపాటలు, కోలాటాలు, పరిచితములైనవే, వింతలైన కుస్తీగంతులు నవీన నాటకములు వలన వినోదముగా నుండినవి." హాయ్, హాయ్, అనుచు కొందరు గాజేసి యుండిరి [illegible] చూపి వేసిన కప్పి గంతులు శ్రీయల్లారెడ్డిగారు" ఇది బె గాలకు చాలా ప్రబోధము కలిగించినదని ఉపోద్ఘాత సెప్పిరి. కాని ఆభాషవారికి బోధపడితే పడవచ్చును. కాని ప్రేక్షకులోకమునకు మాత్రము బోధపడలేదు తైగా చాలామంది లేచివెళ్లిపోయినారు. ఇవికేవలము గుడ్డి అనుకరణమే గాని వేరొకటిగాదు బుర్రకథ వినాగ అంతా లాలిత్యరహితమై కర్ణకఠోరంగా నుండినవి

ఈసభకు ఎన్నుకొనబడిన ప్రతినిధులసంఖ్య పదకొండువందలు సభకువచ్చిన వారిసంఖ్య మూడు వందలు

జిల్లా	ప్రసక్త్య దబ్బు కట్టినవారు	సభకొచ్చినవారు
నల్లగొండ జిల్లా		౧౬
కరీంనగరం ౧౫౭	౧౮	౬౬
వరంగల్ ౩౦౦	౧౧౦	౭౦
ఆదిలాబాదు ౧౦౬	౩౬	౯
హైదరాబాదు ౧౧౫		౬౩
మెదకు		౨౧
మహబూబునగరం		౯
అత్రాఫ్‌బల్దా		౨౩
		౩౧౭

ఈసారి ప్రతినిధులు, ప్రేక్షకులు, అంతాకలిపి సుమారు ఐదువేలున్నారు. దశమాంధ్ర మహాసభలో వోట్లు లెక్కించినప్పుడల్లా తీర్మానమునకు ప్రతికూలంగాను అనుకూలంగాను, విడదీసి లెక్కించి కానివారి సగానికి విడదీసిన ప్రతినిధులంతా కామ్రేడులగుట వల్ల కాబోలు, ఆహ్వాన సంఘమువారికిగాని, అధ్యక్షులవారికిగాని, ప్రతినిధులను ప్రత్యేకంగా కూర్చోబెట్టే అవసరం లేక అట్టి యేర్పాటు చేయలేదు. అసలువోట్లు సరిగా రికార్డుచేయబడలేదు, తీర్మానములు, అందులో గ్రాజాంగ సంస్కరణకు సంబంధించిన తీర్మానములు మహాసభకు ఒకరోజుముందే విషయనిర్ణయసభలో ప్రవేశపెట్టమని చెప్పినారు, కార్యకర్తలు అట్టితీర్మానమును, రెండవరోజు మహాసభలో ప్రవేశపెట్టబడువరకు అతిరహస్యముగా దాచినారు. తీర్మానము చిత్తుగా వుండని అశికరప్రకల్లా చనానాను చెప్పినారు, తక్కిన తీర్మానములన్ని స్టెన్సిలు తీసినప్పటికీ ఈ తీర్మానము మాత్రము చేయబడలేదు ఈ రహస్య మెందులకు,

ఈసభలో ఈసారిజ క్రొత్తప్రదర్శనము విషయనిర్ణయసభలోనేమి మహాసభావేదికపైనేమి, సిగరెట్లు విరివిగా కాలినవి, అసవారిరు ఉదయం జరిగిన విషయనిర్ణయసభలో ఆహ్వాన ముఖ్యకార్యదర్శులు అడ్డముగా పెట్టుకొని సిగరెట్లు కాల్చుచుండిరి.

మొత్తముమీద తీర్మానములను చర్చింపబడిన మహాసభలోనిత యవకాశమివ్వక సుమారు ఏబది మంది ప్రతినిధులుండిన ఒక చిన్న సమావేశములో (ప్రతినిధుల శాఖంపులో) మొదటిమూడు తీర్మానములను ఆంగీకరించిరి. మిగతా తీర్మానములను రెండవనాటి మహాసభలో ప్రవేశముతో పడగు తెత్తించిరి.

ఈవిధంగా కార్యక్రమముతో ఆటలు పాటలు వినోదాలమధ్య ఆదివారం రాత్రి నాల్గుగంటలకు ముగిసినది. తరువాత మరొకరెండుగంటలు విజ్ఞాన ప్రదర్శనాలు నిద్రపోవుచుండు ప్రేక్షకులోకమును బాధపెట్టినవి.

ఉపన్యాసించిన

స్త్రీలిచ్చట ఉన్నారు"

"౧౦౦ వీరేశలింగాలిందు జన్మించవలె"

భువనగిరిలో ఆంధ్ర కమ్యూనిస్టు సభలలో ఒక చిన్నసభ జరిగినది అది వీరేశలింగం పంతులుగారి వర్ధంతి. దాన్ని సమావేశపరచుటకు శ్రీ. లో. శంకరనారాయణగారు కృత్యాద్యవస్థపడిరి. ఎవరూ ముందుకు రారు. స్వామియ్యరు, వీరాస్టిలేరు, కాలవ్యవధిలేదు. తుదకు సన్యాసిపెండ్లివలె ఒక కుర్చీ తెచ్చి స్త్రీలసభలో వెనుకదిక్కున కొంత స్థలము తీసుకొని వలుగురిని సభకు పిలిచి కూర్చోబెట్టి సభ చేసినారు. సభను కామ్రేడుతో ప్రార్థించుట తో తెంచిరి, కార్యదర్శి ఇట్లన్నాడు. ఈసభను కామ పిలువలేదు. ఆయినా ఇది మంచిసభే కానియ్యండి అన్నాడు. మరొక కామ్రేడు అరగంట అపురూపంగా మాట్లాడినాడు. అనంతరం రాజుగారు వీరేశలింగం పంతులువారినిగూర్చి మాట్లాడుతూ ఇట్లన్నారు. "ఈసభలోని స్త్రీలనువారి సౌమ్యతను గారిచేసుకొని చూస్తే వీరు గడచిన శతాబ్దమునాటిలాగా కనబడుతారు, ఇట్టిచోట ౧౦౦ మంది వీరేశలింగంగార్లయినా జన్మించవలసి యున్నది. వీరేశలింగంగారు సంఘంలోని కట్టుబాటులంతా కడిగివేసిన గొప్ప సంస్కర్తలు. స్త్రీలకు గొప్ప సేవ చేసిరి." తర్వాత యిద్దరుముగ్గురు కామ్రేడులు లేచి పాటలు పాడిరి. శ్రీశంకరనారాయణగారు సారస్వత పరిషత్తు ఉద్దేశమును వివరించిరి. వీరేశలింగ వర్ధంతి ముందుగా చేయవలసియుండెను, అది కాలేదు. దానిని ఈసారస్వత పరిషత్తుకనుగుణంగా చేసినామని అనిపించిరి.

గోలకొండ

Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad-Dn·

Vol. 19 — No 9

Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

5—6—1944

అలీనవాజుజంగు

[illegible] నిజాంగారిట్లు పత్రికలో వ్రాసినారు. "[illegible] కారణాల చేత ఇతడు ఉద్యోగానికి స్వస్తి చెప్పుకొన్నాడు. [illegible] కాని ప్రభువునకు [illegible] ప్రభుత్వంకాని దాని నంగీకరింపజాలరు, [illegible] పూర్తి కావలెను. [illegible] సేవ చాలా మెప్పుపొందినది. [illegible] ఉద్యోగం (సలహాదారుగా) యథాప్రకారముండగలదు [illegible] కాలములో [illegible] విశ్వాసపాత్రుని సేవ ఆవసరం. [illegible] సంతోష పెట్టినట్టినాను"

ముదిరాజహాస్టలు (విలేఖరి)

[illegible] ముదిరాజ మహాసభవారి [illegible] అల్వాల కంట్రాక్టరుగు శ్రీ [illegible] నారాయణ ముదిరాజుగారు [illegible] స్వంతవ్యయముతో [illegible] హాస్టలు మందిరమును నిర్మించనిశ్చయించి దాని శంకుస్థాపన రాజబహదరు వెంకట రామారెడ్డి ఓ. బి. ఇ. గారి పవిత్రహస్తములతో చేయించిరి. [illegible] రూపాయల వ్యయముతో సిద్ధము అయియున్నది.

ఈ హాస్టలు చాలా అనుకూలమైన కేంద్ర ప్రదేశమందున్నది. మందిరము విశాలముగను మంచి [illegible] గాలివెలుతురు [illegible] విద్యార్థులకు వసతి కల్పించగలిగియున్నది

ఆరంభము కానున్న విద్యాసంవత్సరము మొదటి నుండి విద్యార్థులకు దీనిలో వసతులు కల్పించదలచి శ్రీ [illegible] నారాయణగారు [illegible] హైదరాబాదు, సికింద్రాబాదు, [illegible] ల్లోని కొందరు ముఖ్యుల సోదరులను [illegible] కట్టించిన మందిరములో ఆహ్వానించిరి.

[illegible] జరిగిన తరువాత ఆదరి సభలో [illegible] శ్రీ [illegible] నారాయణగారు స్వంతవ్యయముతో [illegible] ఒక సంవత్సరము వరకు ఈ హాస్టలును నడుపునట్లును, ఒక ట్రస్టు సంఘము (Trust Board)ను ఏర్పరచి [illegible] ఉద్దేశము [illegible] ఉపయోగపడునట్లు [illegible] చేయించునట్లును తీర్మానించుకొనిరి,

[illegible] ఒకవ్యక్తి మందిర [illegible] కలిగించిన [illegible] పూర్తిచేయించి ఒక సంవత్సరము వరకు [illegible] బాధ్యతను వహించుటకు ముందుకువచ్చినందుకు [illegible] ప్రశంసనీయము. [illegible] అభివృద్ధి విషయములో [illegible] [illegible] భగవంతుడు అనుగ్రహించుగాక

హిందూ సేవాసంఘము

సికింద్రాబాదు.

[illegible] ఆదివారము సభప్రారంభమయ్యెను [illegible] సోమవారము [illegible] సాయంత్రము ౫-౩౦ వరకు గుజరాతీ ప్రైమరీ స్కూల్ లో జరుగును. అధ్యక్షులు:- డాక్టరు [illegible] రంగాచారిగారు సెక్రటరీ:- [illegible] సత్యనారాయణ గారు హిందువుల [illegible] విజ్ఞానాభివృద్ధికి సంబంధించిన తీర్మానములు చేయబడును,

ప్రకటన

మహకమే సదర్ నాజం మోతమద్ రసద్ సర్కారెఆలీ (ప్రభుత్వ ఆహారశాఖ).

రహస్యముగా దాచబడిన ఆహారదినుసులనుగూర్చి తెలియచేసిన వారికి

ప్రభుత్వము వారి ఇనాం

౧. ౧౩౫౩వ ఫసలీ ౫౧ ఆజ్ఞప్రకారం ఎవరిదగ్గర ౧౦ మణుగులు కాని అంతకు ఎక్కువకాని ఆహారదినుసులు ఉన్నయెడల ఆమనిషి వెంటనే హైద్రాబాదునగరములో నాజిం సాహెబు రాతబ్ బందీ (రేషనింగుడైరక్టర్)కు సుబ్బాలలోను తాలూకాలలోను తహసీల్దారుకు గ్రామములోన పటేలు పట్వారిలకు తెలియచేయవలెను. ఈఆజ్ఞవర్తకులైన రైతులైనను అందరకువర్తించును

౨. ౧౩౫౩ ఫ-లీ. దై ౩ తేదీగల ౧౭ వ నంబరు ఆజ్ఞప్రకారం ఆహారదినుసులను అమ్మేసంస్థలోకు వర్తకులు చిల్లర వర్తకులు ౧౦౦ రూపాయలు అంతకంటె ఎక్కువ భూమిపన్ను చెల్లించె సమస్త రైతులు ౫౦ మణుగులు అంతకంటె ఎక్కువ ఆహారదినుసులు కలిగియున్న సమస్తవ్యక్తులు అనుజ్ఞాపత్రము (ఇజాజత్ నామ)ను పొందవలసినదిగా ఆజ్ఞాపింపబడిరి వారి దగ్గరఉన్న దినుసుల మొత్తము ప్రతినెల హైద్రాబాద్ నగరంలో అయినయెడల నాజెంసాహెబు రాతబ్ బందీకిని జిల్లాలలోను తాలూకాలలో తహశీల్దారుకును తెలియజేయవలెను.

౩. పైఆజ్ఞలకు వ్యతిరేకముగా నడిచినవారికి ౩ సం॥ల [illegible] గాని జరిమానాగాని రెండుకలసిగాని విధింపబడవచ్చును అంతేగాక పట్టుకోబడిన ఆహారదినుసులను ప్రభుత్వమువారు జప్తుచేసుకొందురు

౪. పైఆజ్ఞలకు వ్యతిరేకముగా ఆహారదినుసులు దాచియుంచినయెడల అట్టి దాపరికపు దినుసులను పెట్టుటకు ప్రభుత్వమువారు వాటిపట్టానిచ్చు వారికి ఇనాములు ఏర్పాటుచేసిరి,

(అ) ౫౦౦ సంచుల వరకునంచిత [illegible] రూపాయిచొప్పున

(ఆ) ౫౦౦కంటె ఎక్కువ ౧౦౦౦ సంచుల వరకు మొదటి ౫౦౦ లకు [illegible] సంచికి రూపాయిచొప్పున మిగిలిన ప్రతిసంచికి [illegible] అణాల చొప్పున

(ఇ) ౨౦౦౦ కంటెఎక్కువ సంచులకు [illegible] పైఆలెక్కను తప్ప ప్రతి సంచికి [illegible] అణాల చొప్పునను

౫. దాపబడిన దినుసులు ఎక్కువగానున్నప్పుడే ఇనాము లివ్వబడును- దాపబడిన వస్తువులపతా చెప్పవలసినవారు జిల్లాలలో మాల్ అధికారులకును సదర్ అధిగారులకును పంపవలెను- హైద్రాబాదు నగరములో మోతమద్ సాహెబు రసదుకు లేక ఆహారశాఖ నాజింకును లేక నాజింసాహెబు రాతబుబందీకి వ్రాసి పంపవలెను.

Printed and Published by G. R[illegible]makrish[illegible] at the Golkonda Power Press, Hyderabad-Dn Editor S. Prathap Reddy. B